క్లుప్తంగా

ఎర్రగుంటలో వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విష్ణుప్రియ

ఎటపాక: మండలంలోని చోడవరం సచివాలయం పరిధిలోని ఎర్రగుంటపాడువలస ఆదివాసీ గ్రామంలో నెల్లిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణుప్రియ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఇంటింటా సర్వే చేసి దోమల మందు పిచికారీ చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. హెచ్‌వి సత్యవాణి, ఎల్‌టి దుర్గ, పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో వర్షం

రాజవొమ్మంగి: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. సాయంకాలం 4.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ఏకధాటిగా వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతో వరి సాగు పనులు ఊపందుకొన్నాయి. మండలంలోని అప్పలరాజుపేట వద్ద గల వట్టిగెడ్డ రిజర్వాయర్‌కు ఒక అడుగు నీరు వచ్చి చేరింది. ఈ రిజర్వాయర్ పూర్తి నీటి మట్టం 16 అడుగులు కాగా శనివారం నాటికి 7 అడుగులకు చేరింది.

సంతోషిమాత ఆలయంలో కుంకుమ పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కె.కోటపాడు : చౌడువాడలో గల గవరపేటలో సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమపూజలు జరిపారు. శ్రావణమాసం మూడో శుక్రవారం పర్వదినం కావడం వల్ల మహిళలతో కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు దార్లపూడి సాయిరాం శర్మ తెలిపారు. కుంకుమ పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

108 కలశాలతో ఊరేగింపు



కలశాలతో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

కోటవురట్ల: స్థానిక వరాహనది తీరాన వేంచేసిన గణపతి ప్రయుక్త కనకదుర్గమ్మ ఆలయంలో వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గ్రామ శాంతిని కోరుతూ హోమం చేశారు. ప్రత్యేక పూజలు, అష్టోత్తర కలశాభిషేకం చేశారు. అనంతరం 108 కలశాలతో శాకాంబరి అవతారంలో అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అర్చకుడు కొత్తలంక బ్రహ్మయ్యశర్మ మాట్లాడుతూ గ్రామంలోకి ఏ దుష్టశక్తి ప్రవేశించకుండా, ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో జీవించేలా హోమం, కలశాభిషేకం, 108 కలశాల ఊరేగింపు నిర్వహించినట్లు తెలిపారు.

వైభవంగా నగర సంకీర్తన



ఊరేగింపులో భక్తులు

మాకవరపాలెం : నగర సంకీర్తన వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి నెలా రెండో శనివారం తామరంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు నగర సంకీర్తన చేస్తుంటారు. ఈ కార్యక్రమం ప్రారంభించి 13 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మండల కేంద్రంలోని బస్టాండు నుంచి తామరంలో ఉన్న ఆలయం వరకు నగర సంకీర్తన చేశారు. భక్తులు వెంకటేశుని గీతాలు ఆలపించుకుంటూ వెళ్లి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం భారీ ఎత్తున భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా సామూహిక హారతి

మునగపాక: స్థానిక వేపచెట్టు రామాలయంలో శనివారం రాత్రి సామూహిక హారతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతీ పౌర్ణమి రోజున ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన సామూహిక హారతి కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో భజనలు చేశారు.

అంబరాన్నంటిన సంబరాలు

- ఘనంగా ఆదివాసీ దినోత్సవం
- భారీగా ర్యాలీలు, సభలు
- తరలివచ్చిన గిరిజనులు



ముంచంగిపుట్టులో ఆదివాసీ సమరయోధుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘాల నేతలు



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చింతూరులో గంటందొర విగ్రహానికి పూలమాల వేస్తున్న ఐటీడీఏ ఏపీవో జగన్నాథరావు



ఎటపాకలోని వేడుకల్లో ఆదివాసీ నేతలు



గంగవరంలో నినాదాలు చేస్తున్న నాయకులు



రేఖపల్లి వేడుకలో పాల్గొన్న ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు

ముంచంగిపుట్టు

అల్లూరి జిల్లాలో ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధులను స్మరించారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. భారీ ర్యాలీలు, సభలు నిర్వహించారు.ఆదివాసీ సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఆదివాసీ ప్రాంతంలో హక్కులు, చట్టాలు అమలకై పోరాడిన మన్యం వీరులను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు మాట్లాడారు. గిరిజన సమరయోధులు కొమరంభీమ్, గంమల్లుదొర, మర్రి కామయ్యల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులు , సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆదివాసీ బిడ్డలు పాటుపడాలని పిలుపునిచ్చారు. మన్యంలో అన్ని హక్కులు ఆదివాసులకే దక్కుతాయని, ఇక్కడ ఖనిజ సంపద, అటవీ ఆస్తులన్నింటిపై సర్వాధికారాలు ఆదివాసులకే ఉన్నాయన్నారు. గిరిజన యువతీ, యువత ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఏజెన్సీలో జీవో నెంబరు-3ని పునరుద్ధరించి, నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకే చెందేలా జీవోను విడుదల చేయాలన్నారు. గిరిజనలకు స్పెషల్ డీఎస్సీని ప్రకటించాలని, పోడు భూముల సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు ఆదివాసీ ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదని, ప్రోటోకాల్ పాటించడంలో అధికారులు వివక్షత చూపుతున్నారన్నారు. ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నామని పలువురు ప్రజాప్రతినిధులు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వ్యాసరచన,క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాడవాడలా జై ఆదివాసీ..జైజై ఆదివాసీ నినాదాలు మిన్నంటాయి. మండలంలోని వేడుకలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పద్మారావు, నాయకులు జగబంధు, మూర్తి, సన్యాసిరావు, తిరుపతి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



పాడేరులో కొమరం భీమ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నర్సింగరావు తదితరులు



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్



జీకే వీధిలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

పాడేరు రూరల్: మండలంలోని జరిగిన వేడుకలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ తమర్బ నర్సింగరావు, ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహచలంనాయుడు, రామరావు, రమాదేవి, నాగేంద్ర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంతవోలు ప్రసాద్, బోడంనాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు రీమల నవభారత్, నాయకులు మోహన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ బడుగు రమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు విష్ణుమూర్తి, కామేశ్వరరావు, కాశేశ్వరరావు, ఎంపీటీసీ బుజ్జిబాబు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన వేడుకలో ఐటీడీఏ ఏపీవో జగన్నాథరావు మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ఐటీడీఏ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు చిచ్చడి మురళి, వాళ్ల రంగారెడ్డి, ఎంపీపీ సవలం అమల, సర్పంచ్‌లు కారం కన్నారావు, సవలం సత్తిబాబు, తహసీల్దార్లు కారం సుబ్బారావు, హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాసరావుదొర, ఏవో రాజ్‌కుమార్, నాయకులు నెహ్రూ, అనిల్, నరేష్, నారాయణ, సాయి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు, ఎంఈవో మల్లేశ్వరరావు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ కె.గంగాదేవి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, హెచ్‌ఎంలు శ్రీరాములు, వరలక్ష్మి, పీడీ తిరుపతిరావు, నాయకులు రాంబాబు, తీగల ప్రభ, నీలాలమ్మ, రాజేంద్రప్రసాద్, రాజబాబు, రమేష్, దుర్గారావు, రామలింగేశ్వరరావు, సత్యం, శివరామకృష్ణ, అంజిబాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు శ్రీను, నవీన్‌బాబు, దుర్గారెడ్డి, మంగేశ్వరరావు, రాజశేఖర్, అర్జున్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాములమ్మ, కిరణ్, సుబ్బారావు, మురళి, వీరభద్రం, కల్పన, భీమరాజు, కోటి, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని శనివారం జరిగిన ఆదివాసీ దినోత్సవం వేడుకలో నాయకులు చిక్కాల బాలు, తిరపతయ్య, కన్నంరాజులు, నాగేశ్వరరావు, మల్లయ్య, శ్రీనివాసురావు, రామారావు, కాంతరావు, వెంకటేశ్వర్లు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ కొంగర మురళి, నాయకులు బాలకృష్ణ, పెద్దిరాజు, నాగరాజు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో మాజీ ఎంపీ, ఆలిండియా ఆదివాసీ సంఘం నాయకుడు మిడియం బాబూరావు మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలను పరిరక్షించుకోవాలన్నారు. ఎంపీపీలు కారం లక్ష్మి , రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జ విజయ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సీతారామయ్య, బాబు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు ఆనందరావు, లింగారెడ్డి, శ్రీకాంత్, లక్ష్మణరావు , వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, రాజారావు, రాజేశ్వరరావు, సమీర్‌రెడ్డిపాల్గొన్నారు.

రంపచోడవరం: రంపచోడవరంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.స్థానిక వైటీసీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ పాల్గొన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులందరూ కలిసికట్టుగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పిటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి , సర్పంచ్ మంగా బొజ్జయ్య , వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీ సభ్యుడు వంశీ పాల్గొన్నారు.



కోట గ్రామంలో వేడుకలో నాయకులు



రాజవొమ్మంగిలో ఆదివాసీ జెండాను ఆవిష్కరిస్తున్న నేత బాలకృష్ణ తదితరులు



చింతపల్లిలో విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న హెచ్‌ఎం సూర్యనారాయణ, నాయకులు



రంపచోడవరంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సబ్ కలెక్టర్ కల్పశ్రీ , ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి తదితరులు

గర్భిణులకు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యాధికారి వాసవి

చింతపల్లి: ఆస్పత్రిలో ప్రసవాల ద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధికారి ఎస్.వాసవి అన్నారు. ఏరియా ఆస్పత్రిలో ప్రధాన మంత్రి జననీ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా 124 మంది గర్భిణులకు పరీక్షలు చేసి అల్ట్రాసౌండ్ స్కానింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు విధిగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేసుకోవాలన్నారు. దీని ద్వారా ప్రసవానికి ముందు బిడ్డ ఆరోగ్య పరిస్థితిని గుర్తించవచ్చన్నారు. గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు సూచించిన ప్రసవ సమయానికి పదిరోజులు ముందుగానే గర్భిణులను వసతి గృహంలో చేర్పించాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహంలో గర్భిణులతో పాటు సహాయకులకు భోజన, వసతి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సారా తయారీ సామగ్రి స్వాధీనం



చింతపల్లిలో స్వాధీనం చేసుకున్న సామగ్రితో ఎక్సైజ్ సీఐ కూర్మారావు, ఎస్‌ఐ రాంబాబు

చింతపల్లి: మండలంలోని సారా తయారీకి అక్రమంగా నిల్వ చేసిన 300 బెల్లం దిమ్మలను స్వాధీనం చేసుకొని, 6వేల లీటర్ల పులుపును ధ్వంసం చేసి ఒకరిని అదుపులో తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జె.కూర్మారావు చెప్పారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ నవోదయం కార్యక్రమంలో భాగంగా ఇటీవల దాడులు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా అన్నవరం పంచాయతీ కిలిమిసింగి గ్రామంలో దాడులు నిర్వహిస్తుండగా సాగిన చిట్టిబాబు ఇంటి పరిసరాల్లో సారా తయారీకి సంబంధించి అక్రమంగా నిల్వ ఉంచిన 300 కిలోల నల్ల బెల్లం, 6వేల లీటర్ల పులుపును గుర్తించి ధ్వంసం చేశామన్నారు. సారా తయారీ, అమ్మకాలు జరిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు అరెస్టు చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఎస్‌ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కామాక్షిదేవి, ఏకాంబరేశ్వరుడి కల్యాణం



కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు



సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న దంపతులు

అనకాపల్లి: శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని శనివారం స్థానిక గవరపాలెం, నిదానందొడ్డి కామాక్షిదేవి ఆలయం మండపంలో కామాక్షిదేవి, ఏకాంబరేశ్వరుడి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణంలో విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘం అధ్యక్షుడు పొన్నాడ నరసింహచారి, వెంకటరత్నం వేణు దంపతులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆలయ ఆవరణలో పలువురు దంపతులతో చేయించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

గిరిజనుల హక్కుల కోసం ఆందోళన

నాతవరం : రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి గంగరాజు అన్నారు, ఆయన శనివారం ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా సరుగుడు పంచాయతీ శివారు రామన్నపాలెం గ్రామంలో గిరిజన సంక్షేమ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనులకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందన్నారు. పాడేరు ఐటీడీఏ ద్వారా అనేక సంక్షేమ పథకాలు మైదాన ప్రాంత గిరిజనులకు అందించేవారన్నారు. 1/70 యాక్టు పరిధిలో గిరిజనులు నిబంధనల ప్రకారం ఎలాంటి పనులు జరగడం లేదన్నారు. ఆదివాసీల దినోత్సవాలు చేయడం తప్ప చంద్రబాబు ప్రభుత్వంలో గిరిజనులకు ఎలాంటి మేలు జరగదన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏ పరిధిలో వారికి అందించే ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి

నర్సీపట్నం : గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయాలని ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ధనార్జన్, ధర్మరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని అబిద్‌సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజనుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంలో గిరిజన భవనం నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భజన చెట్టు ఊరేగింపు



పూజలు చేస్తున్న భక్తులు

యలమంచిలి రూరల్: మండలంలోని ఏటికొప్పాకలో శనివారం భజన చెట్టు ఊరేగింపు కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఇక్కడ నడివీధి రామాలయానికి గొంతుమూర్తి నూకరాజు దంపతులు కొత్త భజన చెట్టును బహూకరించారు. దీనికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన తర్వాత గ్రామంలో ఊరేగించారు. అనంతరం రామాలయం వద్ద అన్నసమారాధన చేపట్టారు. కార్యక్రమంలో యలమంచిలి జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సేనాపతి రాము, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు(యూటీఆర్), వార్డు సభ్యులు సెనంశెట్టి నాయుడు, రావి చలపతి, దేవరాపల్లి రమణ, గ్రామ పెద్దలు అన్నం సరోజరావు, వీసం బంగారుబాబు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఊరేగింపులో భక్తులు

గొలుగొండ : ప్రజలు సంతోషం కోసం గ్రామస్తులు అంతా ఐక్యంగా శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఈ గ్రామ ప్రజలు అన్ని కుటుంబాల్లో సంతోషాలు కలిగే విదంగా వేద పండితులతో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. గొలుగొండ గ్రామంలో సుమారుగా 4వేలకుపైగా అన్ని కులాలకు చెందిన వారు జీవించడం జరుగుతుంది. అయితే ఇటీవల కొన్ని కుటుంబాల్లో ఇబ్బందులు రావడంతో గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండే విదంగా వేద పండితులతో హోమాలు, ప్రత్యేక పూజలు చేయించాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా గ్రామంలో అన్ని కులాలకు చెందిన వారు కమిటీలు వేసి కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం పెద్ద ఎత్తున శాంతి యుత హోమాలు నిర్వహించారు. ఏ కుటుంబంలో ఇబ్బందులు లేకుండా పూజా కార్యక్రమాలు చేశారు.

గిరిజనులను మోసగించడమే చంద్రబాబు లక్ష్యం



నినాదాలు చేస్తున్న ఆదివాసీ నేతలు

గూడెంకొత్తవీధి: గిరిజనులను మోసగించడమే చంద్రబాబు లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ చెప్పారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్-3పై చంద్రబాబునాయుడు స్పష్టత ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చర్యలను తప్పుపట్టారు. చంద్రబాబు గిరిజన నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తీరుకు, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రేమకు ప్రతీక.. రాఖీ వేడుక



పాడేరులో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



ఎటపాకలో అన్నకు రాఖీ కడుతున్న చెల్లి

పాడేరు రూరల్/ హుకుంపేట/ఎటపాక: సోదరీ, సోదరీమణుల అనుబంధానికి ప్రతిక రక్షాబంధన్ పండగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు సోదరులకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ బంధం జన్మజన్మలా బలపడాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు పొందారు. మిఠాయిల తినిపించుకున్నారు.

సోదరీమణులకు సోదరులు కానుకలను అందజేరు. రాఖీ పండగ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు.